www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 26 సెప్టెంబర్ 2023

5

కోనసీమ

27న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మారేడుబాక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లక్ష్మీ హోండా కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళాను బుధవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనపర్తి, మండపేట, రామచంద్రపురంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసేందుకు డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాలేజీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్.త్రినాథ్ కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకు డిగ్రీ కళాశాలకు హాజరు అవ్వాలని కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు తెలిపారు.

కోటిపల్లి రేవు తెరుచుకొనేనా?

3 నెలలుగా నిలిచిపోయిన ప్రయాణాలు బురదమయంగా దర్శనమిస్తున్న రేవు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోనసీమకు ముఖద్వారమైన కోటిపల్లి-ముక్తేశ్వరం గోదావరి రేవులో ప్రయాణాలను మూడు నెలల క్రితం నిలిపివేశారు. జులైలో

కోటిపల్లి రేవు వద్ద ఒడ్డుకు చేరిన పంట్లు, లాంచీలు

గోదావరికి సంభవించిన వరదల కారణంగా అధికారులు రేవును మూసివేశారు. మూడు నెలలైనా రేవు తెరుచుకోకపోవడతో కోటిపల్లి, రామచంద్రపురం, ద్రాక్షారామం పరిసర గ్రామాల ప్రజలు అమలాపురం వెళ్లేందుకు ఇక్కట్లకు గురవుతున్నారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి సుమారు 56 గ్రామాల ప్రజలు అమలాపురం వెళ్లేందుకు కోటిపల్లి రేవును ఆశ్రయిస్తుంటారు. రామచంద్రపురం, ద్రాక్షారామం నుంచి యానం మీదుగా అమలాపురం వెళ్లేందుకు సుమారు 60 కిలోమీటర్ల ప్రయాణించాల్సి ఉంటుంది. అదే కోటిపల్లి రేవు మీదుగా అమలాపురం వెళ్లేందుకు 25 కిలోమీటర్లు ప్రయాణిస్తే సరిపోతుంది. దూర భారం తగ్గటమే కాకుండా సమయం, ప్రయాణ ఖర్చు ఆదా అవుతుంది. దీనివల్ల అధిక శాతం ప్రయాణికులు, వ్యవసాయదారులు, వ్యాపారులు, లంక రైతులు, కోటిపల్లి రేవులో పంటు మీదుగా ప్రయాణాలకు ఎక్కువగా మక్కువ చూపుతారు. అయితే వరద తగ్గిన రేవులో బురద మట్టి పేరుకొని పోయి అపరిశుభ్రంగా ఉన్నాయి వరదలు తగ్గినా రేవును మాత్రం నేటికీ శుభ్రం చేయలేదు. ప్రయాణాలను పునరుద్ధరించలేదు. ఈ రేవుకు బహిరంగ వేలం మార్చి నెలలో జరగాల్సి ఉంది. ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ వేలం జరుగలేదన్నారు. దీంతో ప్రయాణాలు నిలిచిపోయాయి. వెంటనే రేవులో ఉన్న బురద మట్టిని తొలగించి కోటిపల్లి రేవును శుభ్రపరచాలని.

బురదతో నిండిపోయిన కోటిపల్లి రేవు

గోదావరిలో ప్రయాణాలు పునరుద్ధరించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే కోటిపల్లి రేవు మూడు నెలలుగా మూసివేసి ఉండటంతో బోసిపోయింది. వీలైనంత త్వరగా అధికారులు జోక్యం చేసుకుని రేవును పునరుద్ధరించాలని స్థానికులు ,రైతులు, లంక ప్రాంతాలవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీల అరెస్టులు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - అమలాపురం

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ అమలాపురంలో కలెక్టరేట్ వద్ద సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా కార్యదర్శి మురుగేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్స్‌ను నెరవేర్చాలన్నారు. అంగనవాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. గ్రాట్యూటీ, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, పని భారాలు తగ్గించాలన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలన్నారు. మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కేంద్రాల అద్దెలు చెల్లించాలన్నారు. నాణ్యమైన సరుకులను పక్కా తూనికలతో ప్రతినెలా 5వ తేదీకి ముందే సెంటర్‌కు చేర్చాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా, ఉద్యమానికి దిగిన నాయకులు, అంగన్‌వాడీలను నిర్బంధాలకు గురిచేయడం అన్యాయమన్నారు. తమ న్యాయమైన కోర్కెలు పరిష్కారం చేయాలని కోరుతూ మూడు నెలలుగా అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. దీంతో చలో విజయవాడకు పిలుపునిచ్చారన్నారు. దీనికి హాజరుకాకుండా అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు జి.దైవకృప, ధనలక్ష్మి, మరియమ్మ తదతరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

స్పందనలో వచ్చిన ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు పాల్గొని 230 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అందిన అర్జీలు సకా లంలో పూర్తిస్థాయిలో విచారించి నాణ్యతతో అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా పరిష్కార సరళి ఉండాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రస్తుత సీజన్‌లన్ల అంటూ వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో శానిటేషన్‌ను మెరుగుపర్చాలన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరును అందించాలన్నారు. తాగునీటి సరఫరాలో వృధాను పూర్తిగా అరికట్టాలన్నారు. సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలన్నారు. సామాజిక భద్రత పింఛన్లు, నిత్యావసరాల పంపిణీ, ఉద్యోగావకాశాలు కల్పన, రుణాల కల్పన, భూ రీ సర్వే, విద్య, వైద్యం, సాగునీటి సమస్యలు వివిధ ప్రభుత్వ శాఖలకు బ్యాంకులకు సంబంధించిన తదితర సమస్యలపై

స్పందనలో వచ్చిన అర్జీని పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

దరఖాస్తులు అందాయన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ లాగిన్‌కు వచ్చిన అర్జీల పట్ల సత్వరమే స్పందించి, క్షేత్రస్థాయిలో వాటిపై క్షుణ్ణంగా విచారణ చేసి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా, రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. అనంతరం ముమ్మిడివరం ఎంపిడిఒ జె.రాంబాబు తాగునీటి సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై రూపొందించిన గేయానికి సంబంధించిన సీడీని కలెక్టర్ ఆవిష్కరిం చారు. తొలుత పాత స్పందన హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నెల 27న కాట్రేనికోన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావుదొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీరాణి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్‌ప్రసాద్, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, హౌసింగ్ శాఖ జిల్లా అధికారి సిహెచ్.బాబూరావు, సిపిఒ వెంకటేశ్వర్లు. నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎస్.సుధాసాగర్, డిఎస్ఒ ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరరావు, డిఇఒ ఎం.కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

బివి.రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంత వైద్య సేవలు

ప్రజాశక్తి - మామిడికుదురు

పద్మభూషణ్ డాక్టర్ బివి.రాజు ఫౌండేషన్ ద్వారా శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు దంత వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ వినయ్ చంద్ర, రమేష్, కార్తీక్ వర్మ, ఆర్‌వి.రాజ్ పేర్కొన్నారు. గోగన్నమఠంలో సోమవారం విష్ణు డెంటల్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ అల్లు విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్‌పర్సన్ సాగి పిఆర్‌పిఎస్ నరసింహావర్మ, వైస్ ఎంపిపి భూపతి రాజులక్ష్మి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు ఈశ్వర రాజు వర్మ, సూరిశెట్టి బాబి, భూపతిరాజు సత్తిబాబు రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను పరిశీలిస్తున్న సర్పంచ్

మున్సిపల్ డిఇగా శ్రీనివాస్

ప్రజాశక్తి - మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయ డిఇగా కె.శ్రీనివాస్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో మండపేటలో ఎఇగా పనిచేశారు. అనంతరం రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు బదిలీలో భాగంగా వెళ్లారు. అక్కడ నుంచి డిఇగా ఉద్యోగోన్నతిపై మండపేట వచ్చారు. శ్రీనివాస్‌కు మున్సిపల్ చైర్మన్ నూకదుర్గరాణి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, ఎఇలు శుభాకాంక్షలు తెలిపారు.

ఒపిఎస్‌ను అమలు చేయాల్సిందే...

ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను అమలు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్‌లో భాగంగా జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సిపిఎస్‌ను అమలు చేయాలని, ఒపిఎస్ వద్దని, జిపిఎస్‌ను రద్దు చేయాలని నినదించారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ నాగిరెడ్డి శివప్రసాద్, ఫ్యాప్టో జనరల్ సెక్రటరీ పెయ్యల వీరభద్రరావు, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పెంకె వెంకటేశ్వరరావు, ఎపిసిపిఎస్ఇఎ నాయకులు కృష్ణ, రవికుమార్ ఆధ్వర్యంలో ఈ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ నాగిరెడ్డి శివప్రసాద్

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

మాట్లాడుతూ సిపిఎస్‌ను తక్షణమే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఒపిఎస్ తప్ప తమకు ఏదీ ఆమోదయోగ్యం కాదన్నారు. ఫ్యాప్టో జిల్లా సెక్రెటరీ జనరల్ వీరభద్రరావు మాట్లాడుతూ జిపిఎస్‌ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్ పెంకె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిపిఎస్‌తో ఉద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం దారుణమన్నారు. ఈ ధర్నాలో పి.దొరబాబు, ఎస్.జ్యోతిబసు, ఎస్.సత్య నారాయణ, ఉండవల్లి సత్యనారాయణ, పినిపే మురుగేశ్వరరావు, సరిదే సత్యపల్లంరాజు, చంద్రకళ, మేరీ రుత్, డి.వెంకటలక్ష్మి, రత్నకుకూరి, నాయకుల యల్లేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ముఖ్యఅతిథులు

రావులపాలెంలో ఫార్మసిస్టుల ర్యాలీ

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా రావులపాలెంలో సోమవారం లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రావులపాలెం సిఐ ఎన్.రజినీకుమార్, ఎస్ఐ వెంకటరమణ, లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్ ప్రారంభించారు. రావులపాలెం వెంకటేశ్వర థియేటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో ఫార్మసిస్టులు ఉత్సాహంగా పాల్గొని అవయవ దానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఫార్మసిస్ట్ స్ట్రెనితనింగ్ హెల్త్ సిస్టమ్ "అంగ్ దాన్ మహాదాన్" అంశాన్ని ఆధారం చేసుకుని పెయింటింగ్, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గొల్లపల్లి సజిత్‌కిషన్, సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గొల్లపల్లి సజిత్‌కిషన్ మాట్లాడారు. ఫార్మసిస్ట్ గురించి, ప్రస్తుత ఔషధ విధివిధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్‌బాబుశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత ఫార్మసిస్ట్ ఉద్యోగావకాశాల గురించి, మందుల షాపుల నుంచి ఔషధాలు రోగులకు సరఫరా చేసేటప్పుడు ఫార్మసిస్టులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోగులను ట్రీట్ చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'మేరా మిట్టీ మేరా దేశ్'

ప్రజాశక్తి - మండపేట

స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలు, జాతీయ జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు గుప్పెడు మట్టిని తీసుకుని ఒక కలశంలో వేయించారు. విద్యార్థులతో పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట శ్రీధర్, శేషారత్నం పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం : అజాధికా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మాచర జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మేరా మిట్టీ మేరా దేశ్ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ నాయకుల చిత్ర పటాలను ప్రదర్శిస్తూ, జాతీయ జెండాలు చేత బూని స్వాతంత్ర సమరయోధుల నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్‌ఛార్ట్ ప్రకటించాలని ఎంఇఒ-2ల వినతి

ప్రజాశక్తి - మామిడికుదురు

తమకు జాబ్‌ఛార్టట ప్రకటించాలని పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఎంఇఒ-2లు సోమవారం ఎంఎల్ఎ చిట్టిబాబుకు వినతిపత్రం అందించారు. మూడు నెలల నుంచి రావాల్సిన జీతాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, తమ డిమాండ్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఏ విధులు నిర్వహించాలో జాబ్ చార్ట్ ప్రకటించకపోవడంతో అయోమయంలో ఉన్నామన్నారు. ఎంఎల్‌ని కలిసిన వారిలో సెకండ్ ఎంఇఒలు మోకా వెంకన్నబాబు, మోకా ప్రకాష్, కెవిపి.నందు, పి.శ్రీనివాసులు ఉన్నారు.

ఎంఎల్ఎ చిట్టిబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎంఇఒ-2లు

మొసలి కోసం ముమ్మర గాలింపు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గోదావరి నది డెల్టా నుంచి బొబ్బర్లంక ప్రధాన కాలువలోకి ఇటీవల ప్రవేశించిన మొసలిని పట్టుకునేందుకు సోమవారం పోలీస్ శాఖ, అటవీ శాఖ వన్యప్రాణి సంరక్షణ అధికారులు, జల వనరుల శాఖ అధికారులు మొసలిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్ఐ బివై.కిరణ్‌కుమార్ జిల్లా డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.రవి ఆధ్వర్యంలో కాలువల నీటిమట్టాన్ని తగ్గించి మధ్య డెల్టా ప్రధాన కాలువ, లొల్ల లాకుల నుంచి విడిపోయిన ముక్తేశ్వరం కెనాల్, గన్నవరం అమలాపురం కాలువల్లో గాలింపు చేపట్టారు. మొసలి జాడ తెలిస్తే వెంటనే దాన్ని బంధించేందుకు వలలు సిద్ధం చేసినట్లు రావులపాలెం అటవీశాఖ అధికారి పట్టాభి తెలిపారు. నిరంతరం పెట్రోలింగ్ జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా లొల్లలో సమీపంలో మట్టిలో మొసలి పాద ముద్రలు కనబడడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం గ్రామాల ప్రజలు ఎటువంటి భయాందోళన చెందనవసరం లేదన్నారు. ఎవరూ కాలువల్లోకి దిగరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు శ్రీనివాస్ ప్రసాద్, ఇరిగేషన్ ఎఇ పి.సత్యనారాయణ , డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎ.రవి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎ.పట్టాభి బీట్ అధికారులు సాయిబాబా, ఉప్పు శ్రీనివాస్, బడుగు శ్రీనివాస్, రమణ, లోవప్రసాద్ పాల్గొన్నారు

మొసలి కోసం గాలింపు చర్యల్లో పాల్గొన్న పోలీసులు, అటవీ శాఖ అధికారులు

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, ఎఇ తదితరులు

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి - ఆలమూరు

'గడప గడపకూ మన ప్రభుత్వం'లో గుర్తించిన సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ పంచాయతి రాజ్ ఎఇ వీరభద్రరావు అన్నారు. మండలంలోని చెముడులంకలో రూ.30 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక దళిత కాలనీలో మూడు సిసి రోడ్లు, మిగిలిన గ్రామ పరిధిలో రెండు సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. స్థానిక ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు ఈ నిధులు మంజూరు చేశారన్నారు. అభివృద్ధి జరుగుతున్న ఆయా ప్రదేశాల నివాసాల వారు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ప్రస్తుతం గ్రావెల్తో రోడ్లు సరి చేస్తున్నామన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ దేవి, వార్డు మెంబర్ దొండపాటి చంటి, మాజీ సర్పంచ్ బుడ్డిగ వీరవెంకటరావు, వైసిపి నేత మోటూరి సురేష్, గుత్తేదారు పట్టాభి, స్థానికులు పాల్గొన్నారు.

ఇఒపిఆర్‌డిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మండపేట



మండపేట ఇఒపి ఆర్‌డిగా ఎం.శ్రీనివాసరావు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఆయన ఉద్యోగోన్నతిపై మండపేటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.

కార్టూ'నిజం'

నాలుగేళ్ల నుంచి నిద్రపోతున్న నాయకుల్ని మేల్కొల్పడం మాత్రం చాలా కష్టం రా..!

కొనసాగుతున్న టిడిపి నిరసనలు

ప్రజాశక్తి- యంత్రాంగం

చంద్రబాబు అరెస్టుకు నిరననగా జిల్లాలో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షా శిబిరాలు, నిరసనలు కొనసాగుతున్నాయి. **అమలాపురంలో** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మెట్ల రమణబాబు ఇంటి వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం నాటికి దీక్షలో అమలాపురం నియోజకవర్గ మాదిగ దండోరా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ దీక్షలో టిడిపి రాష్ట్ర నాయకులు మెట్ల రమణబాబు, దండోరా నాయకులు గంపల దుర్గాప్రసాద్, సిహెచ్.నీలకంఠం, నేదునూరి నాతానేలు, ఆకుమర్తి రాజు, చూడే ధర్మారావు, ఎ.రమేష్, మంద గద్దయ్య, సిహెచ్.సత్తిబాబు, వి.నరసింహమూర్తి, మంద దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **మండపేటలో** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం అంటూ టిడిపి నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన

అమలాపురంలో టిడిపి నాయకుల రిలే దీక్షలు

స్పందనలో కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఎటువంటి ఆధారాలు లేకపోయిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసి 17 రోజులుగా రిమాండ్‌లో ఉంచడం అన్యాయమన్నారు. చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. అనంతరం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. **కె.గంగవరం** మండలం అముజూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అక్రమ కేసుల నుంచి విముక్తి కలగాలని టిడిపి నాయకులు హోమం నిర్వహించారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 9 మంది అరెస్ట్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేసి 9 మందిని అరెస్టు చేసినట్లు ఉండ్రాజవరం ఎస్ఐ కె.రామారావు తెలిపారు. ఈ ఘటనలో రూ.65 వేల నగదు, 9 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు పట్టుబడినట్లు, స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

కాకినాడ పట్టణం అశోక్ నగర్ చెందిన బండి రాజా (32) సామర్లకోటలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు రాజా భార్య ఆశ సామర్లకోట సచివాలయంలో విఆర్ఎ పని చేస్తోంది. భార్య ఉద్యోగ రీత్యా కొంతకాలంగా వారు సామర్లకోట పట్టణంలో నివాసం ఉంటున్నారు. సోమవారం రాజా అతని భార్య ఆశ డబ్బుల విషయమై గొడవ పడ్డారు. అనంతరం భార్య ఆశ విధులకు వెళ్లిపోగా రాజా తాను నివాసముంటున్న ఇంటిలోని తలుపులు గడియ పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్ ఉరివేసుకున్నాడు. గమనించిన బంధువులు వెంటనే ఆతనిని క్రిందకు దించి సామర్లకోట గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే రాజా చనిపోయినట్టు ధ్రువీకరించారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

పెద్దాపురం : తూరుపాకలులో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణాలకు సోమవారం గ్రామ సర్పంచ్ పడాల అన్నపూర్ణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పడాల వీర్రాఘవులు, కాంట్రాక్టర్ సర్పంచ్ మారెడ్డి శ్రీనివాస్, వైసిపి ప్రెసిడెంట్ పళ్ల గంగారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరిగిన ఏలేరు నీటిమట్టం

ఏలేశ్వరం : ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఏలేరు నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నట్లు రిజర్వాయర్ అధికారులు తెలిపారు. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లకు గాను 77.15 మీటర్ల నీటి నిలువలు ఉన్నాయి. దీంతో అధికారులు డిసిఆర్ ద్వారా 800 క్యూసెక్కులు, వైఎల్ఎంసి ద్వారా 100 క్యూసెక్కులు, నీటిని విడుదల చేస్తున్నారు.

ముగిసిన కోడింగ్ కార్నివాల్

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో దిశా, వృత్తిపరమైన కార్యకలాపాల్లో భాగంగా కోడింగ్ కార్నివాల్ కాంపిటీషన్ నిర్వహించినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో కోడింగ్ స్కిల్స్‌ను పెంచే ఇటువంటి కార్యక్రమంలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో వివిధ బ్రాంచ్‌లకు సంబంధించి సుమారు 135 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 3 దశల్లో ఈ కాంపిటీషన్ నిర్వహించారు.

'ఆదిత్య'కు ఉత్తమ స్థానం

పెదపూడి : ఆదిత్య స్కూల్ చరిత్రలో రాష్ట్ర స్థాయిలో 595 మార్కులు సాధించి మూడో స్థానం సాధించడం చాలా అభినందనీయమని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి తెలిపారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక పాఠశాల విద్యార్థి కె.ఈశ్వర ప్రసన్న కావ్య 595 మార్కులతో రాష్ట్రంలో మూడో స్థానం సాధించిందన్నారు. ఆదివారం గుంటూరు జిల్లాలో రాష్ట్ర పాఠశాలల కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ విద్యార్థి కావ్యకి ప్రశంసాపత్రం అందించి సత్కరించారన్నారు. తనను సత్కరించి బహుమతి అందజేశారన్నారు.

పరారీలో బాలిక హత్య కేసు నిందితుడు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆందోళనకు మద్దతు తెలుపుతున్న జనసేన, సిపిఎం నాయకులు

స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన పదోతరగతి బాలిక ప్రవీణ కుమారి హత్య కేసులో నిందితుడు బత్తిన నాని పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. బాలిక తల్లి జ్యోతికి బంధువైన నిందితుడు నాని తరచుగా వారి ఇంటికి వెళ్లేవాడని, ఈ నేపథ్యంలో బాలికను కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడ్డాడని తెలిపారు. బాలిక ప్రవీణ కుమారి తల్లి జ్యోతి కొండయ్యపేటకు చెందిన భర్త ద్రోణ వీర్రాజుతో మనస్పర్థల కారణంగా విడిపోయి ఆమె తల్లితో కలిసి ఎన్టీఆర్ కాలనీలోని అద్దె ఇంట్లో నివసిస్తోన్నారు. నిందితుడు నాని తరచుగా ఆమె ఇంటికి వచ్చేవాడన్నారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తూ నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామన్నారు.

ఆచూకీ తెలిపితే రూ.10 వేల బహుమతి

పరారీలో ఉన్న నిందితుడు బత్తిన నాని ఆచూకీ తెలిపిన వారికి రూ.10 వేలు బహుమతి ప్రకటించినట్లు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. అతని కోసం పోలీసు బందాలు గాలిస్తున్నట్లు చెప్పారు. డిఎస్‌పి లతా కుమారి పర్యవేక్షణలో సిఐ అబ్దుల్ నబీ, ఎస్ఐ వి.సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు నిందితుడి కోసం గాలిస్తున్నాయన్నారు.

నిందితుని వెంటనే అరెస్టు చేయాలని ధర్నా

బాలికను కిరాతకంగా హత్య చేసిన నిందితుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎన్టీఆర్ కాలనీవాసులు, మహిళలు స్థానిక పెట్రోల్ బంక్ గుర్రాల సెంటర్లో ధర్నా నిర్వహించారు. కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు సిపిఎం, జనసేన పార్టీలు మద్దతు ప్రకటించాయి. జనసేన నాయకులు టి.బాబు, ఒ.గణేష్, సిపిఎం మండల కార్యదర్శి ఎస్.సూరిబాబు, డి.క్రాంతికుమార్ పాల్గొన్నారు. సిఐ షేక్ అబ్దుల్ నబీ, ఎస్ఐ సురేష్ అక్కడికి చేరుకుని నిందితుని కోసం విస్తృతంగా గాలిస్తున్నామని అతి త్వరలోనే పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

ప్రజాశక్తి -కరప

అరట్లకట్ట పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్.శ్రీనివాసరావు సోమవారం విచారణ జరిపారు. రూ.2.20 లక్షల దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారించారు. అదే గ్రామానికి చెందిన చోడగం సూరిబాబు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, దీనిపై పూర్తి విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ విస్తరణ అధికారికి పంపించామని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినట్లు చెప్పారు.

స్వచ్ఛతాహి సేవ ర్యాలీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విద్యార్థుల ద్వారా పరిశుభ్రతపై ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్టు బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. గార్బేజ్ ఫ్రీ ఇండియా థీమ్‌తో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు పాఠశాలలో వివిధ అవగాహన కార్యక్రమాలు ప్లాన్ చేసినట్లు ఆయన తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తాతపూడి చైతన్య ఆధ్వర్యంలో పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో టీచర్లు కె.అరుణ, ఎ.ఎల్.కుమారి, వి.హెచ్.భద్ర, బాల శైలజ, లక్ష్మీదుర్గ, శంకర్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం

వేణుగోపాలరావు నాయుడుకి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

ఫ్రెంచ్ కాలంలో యానాం పట్టణ మేయర్‌గా వ్యవహరించిన కామిశెట్టి వేణుగోపాలరావు నాయుడు వర్ధంతిని సోమవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం, ఎస్ఐలు సి.హెచ్.రాజశేఖర్, నూకరాజు, పువ్వుల వీరభద్ర స్వామి, కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్ దయాళ్ జయంతి

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిఐ కళాశాల హెచ్ఓ చింతపల్లి కృష్ణ సుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడారు. ముందుగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గ్రామకంఠం భూమి ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ జల్లవారిపేటలోని సర్వే నెంబర్ 403, 404/1 ఎ. గ్రామ కంఠం భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడి గ్రామానికి అప్పగించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. సుమారు 50 సెంట్లు గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురికాకుండా సర్వే చేయించి తమ గ్రామానికి ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దారు పోతురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, టేకుమూడి ఈశ్వరరావు, పి.రమేష్, వడ్డి ఏడుకొండలు, పులపకూర గోపాలకృష్ణ, నేరేడుమిల్లి త్రిమూర్తులు, మందనక్క తణుకు రాజు, నేరేడుమిల్లి స్వామి, కాశి సతీష్, దాసరి నూకరాజు, కొప్పల భైరవ స్వామి, నేరేడుమిల్లి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల క్రితం గ్రామకంఠం భూమి పెద్ద గొయ్యి ఉండేదని దాన్ని గ్రామస్తులు పూడ్చుకుని గ్రామ అవసరాలకు శుభకార్యాలకు, ఆటపాటలకు ఉపయోగించుకుంటున్నారన్నారు. గతంలో ఉపాధి హామీ పథకంలో కొబ్బరి మొక్కలు వేశారన్నారు. గ్రామస్తులే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి మట్టితో ఫిల్లింగ్ చేయించారని, అటువంటి భూమిని కాకినాడకు చెందిన ఒక ప్రైవేటు వ్యక్తి భూమి తనదని ప్రైవేట్ సర్వే చేయిస్తూ ఉండగా గ్రామస్తులు అడ్డుకున్నట్టు చెప్పారు. ఏళ్ల తరబడి గ్రామస్తుల ఆధీనంలో ఉన్న ఆ భూమిని సర్వే చేయించి అధికారికంగా ఆ గ్రామానికి ఇవ్వాలని ఈశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణను అడ్డుకోవాలని కోరారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్నప్రతినిధులు

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛంధంగా ముందుకు రావాలని కాకినాడ 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్ పేర్కొన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి సహాయం అందించేందుకు హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ అధినేత లక్ష్మీ నాగేంద్ర బాధితునికి సోమవారం ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో దైవకృప, భువనేశ్వరి, ఆడారి వసంత, సూర్యావతి, శాంతి, వెంటకలక్ష్మీ, దుర్గ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యాన విద్యార్థులకు 'మానవత్వాన్ని పెంపొందించు విద్యావశ్యకత' అనే అంశంపై సెమినార్ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. మానవతా , నైతిక విలువలు తగ్గుతున్న నేపథ్యంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించినట్టు చెప్పారు. ఈ సెమినార్‌కు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వం, నైతిక విలువలు లేని సమాజాన్ని ఊహించడం చాలా కష్టం అని అన్నారు. మానవతా విలువలు నశించిపోతే క్రైమ్ రేట్ పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించే పుస్తకాలను చదవాలని తెలిపారు. సత్య సాయి బాబా సేవా సంస్థల స్టేట్ ఫ్యాకల్టీ డాక్టర్ డిఎస్‌డి.శ్యామల, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ తేజేశ్వరరావు, దివాకర రావు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

[illegible]

సెల్ : 99661 90838

కల్వర్టులు నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీలో బొడ్డువానిలంక పాత కోరంగి వరకు నిర్మిస్తున్న రహదారిలో సాగునీరు కోసం రైతాంగం ఏర్పాటు చేసుకున్న తూరల స్థానంలో శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు వేగిరాజు రామరాజు, మేడిశెట్టి కృష్ణ, చంద్రాల బుజ్జి సోమవారం విలేకరులతో మాట్లాడారు. గొల్లలరేవు వంతెన నుంచి పాత కోరంగి వరకు సుమారు రూ.కోటీ 80 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న బిటి రోడ్డుకు అయిదు చోట్ల రోడ్డు క్రాసింగ్‌లలో పొలాలకు సాగునీరు వెళ్లడానికి రైతులు రైతులు తూరలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మిస్తున్నందున తూరల స్థానంలో కల్వర్టులు ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు. వర్షాకాల సమయంలో రహదారిపై వెళుతున్న ట్రాఫిక్ వల్ల బలహీనంగా ఉన్న ఈ తూరలు కదిలిపోయి సాగునీటికి ఆటంకం కలుగుతుందని, శాశ్వతంగా కల్వర్టులు ఏర్పాటు చేస్తే రైతాంగానికి మేలు జరుగుతుందని చెప్పారు.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 113/2021 in O.S. No. 56/2018

Between:

Nekkanti Veerraju ...Petitioner/Plaintiff

AND

Katta Raghu Prasad and Others ...Respondents

12. Katta Anuradha, W/o. late Raghu Prasad, Hindu, aged 59 years, House wife, D.No. 75-7-7, Round Park, Prakash Nagar, Rajamahendravaram.

...12th Respondent/ Defendant

పై నంబరు పిటిషన్‌లో 12వ రెస్పాండెంటు/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 06-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.నవీన్‌కుమార్

రాజమండ్రి 25-09-23

అడ్వకేట్, రాజమండ్రి సెల్: 9848413708

విప్రో ఇంటర్న్‌షిప్‌తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం సెనేట్ హాల్లో ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విప్రో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కు సెలక్షన్స్ నిర్వహించారు. ఇంక్యుబేషన్ సెంటర్ అకడమిక్ అడ్వయిజర్ ప్రొఫెసర్ జెవిఆర్.మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విసి జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు, పాదిఢ అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు. విప్రో వంటి మల్టీనేషనల్ కంపెనీ ఇచ్చిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. పరిశ్రమలకు చెందిన ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్ పిహెచ్ అవకాశం కల్పిస్తున్నామని, తద్వారా మంచి పేటెంట్లు, పబ్లికేషన్లు వచ్చి యూనివర్శిటీ స్థాయి పెరుగుతుందన్నారు. ఇన్చార్జి డైరెక్టర్ కె.వెంకటరెడ్డి, యుసిఇకె ప్రిన్సిపల్ ఎంహెచ్.ఎం.కృష్ణప్రసాద్, సిఎస్ఇ విభాగాధిపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : శ్రీకాంత్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ చీకట్లపాలెంలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇంటింటా తిరిగి వైసిపి సర్కారు పథకాలను వివరించారు. వాటి అమలుపై ఆరా తీశారు. జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైసిపి సేవాదళ్ జిల్లా వైస్ చైర్మన్ పెయ్యల రమణ, వైసిపి రైతు, ఎస్‌సి, బిసి సెల్, యువజన విభాగాల మండల అధ్యక్షులు చిక్కం బాలయ్య, పి.కొండబాబు, వై.పల్లంరాజు, ఒ.విజయ్‌కుమార్, ఎఎంసి డైరెక్టర్ చప్పిడి దుర్గారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు విరాళం

ప్రజాశక్తి -ఐ పోలవరం

మురమళ్లలోని వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన ట్రస్టుకి సోమవారం అదే గ్రామానికి చెందిన జంపన సుబ్బరాజు దంపతులు రూ.లక్ష చెక్‌ను ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణకు సోమవారం అందించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో శేషవస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలే రాజబాబు, జంపన కృష్ణంరాజు, భూపతి రాజు సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

బాలికకు రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

గెద్దాడకు చెందిన రౌతులపూడి రమేష్ కుమార్తె గుండె సర్జరీ కారణంగా వైద్య పరీక్షలు నిమిత్తం జై భీమ్ సేవ సమితి గ్రూప్ సభ్యులు సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల నాగరాజు, తాడి సహదేవ్, ప్రతాప్, ఏలూరి గోపి, తోట సుభాష్, జవ్వాది సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.1.20 లక్షల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం పశువైద్యశాలలో డైలీ కూలీగా పనిచేస్తున్న బూరయ్య అనే వ్యక్తి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. అతిని కుటుంబ సభ్యులకు కె.గంగవరం, రామచంద్రపురం పశు వైద్య సిబ్బంది రూ.1.20 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని జిల్లా పశు వైద్యాధికారి ఎం.వెంకటరమణ రామచంద్రపురం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకు ఒ.రామకృష్ణ చేతుల మీదుగా మతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ పశువైద్యాధికారి వి.కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం

పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432

కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

ప్రజాశక్తి - మండపేట

మాట్లాడుతున్న అరబిందో సొసైటీ ప్రతినిధి

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని డిఇఒ ఎం.కమలకుమారి పిలుపునిచ్చారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి సమావేశపు హాలులో అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో రూపాంతర శిక్షణ, నూతన ఆవిష్కరణలపై ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించేందుకు రూపాంతర శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రూపాంతర శిక్షణ విద్యార్థులకు సద్వినియోగం అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉపాధ్యాయులు కూడా నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలరన్నారు మంగళ, బుధవారాల్లో జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నూతన ఆవిష్కరణలకు, బోధనాభ్యసన పద్ధతుల మార్పిడికి జ్ఞాన కేంద్రాలుగా ఉండాలన్నారు. మేరా మిట్టీ మేరా దేశ్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. అలాగే వీరగాథ 3.0 కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించాలన్నారు. ఫోటోలు, వీడియోలు, వెబ్ లింకులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. త్వరలో జరిగే నాస్ కార్యక్రమానికి ఇప్పటి నుంచే విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఎఎంఒ పి.రాంబాబు, అరబిందో సొసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ వెంకట్, జిల్లా కో-ఆర్డినేటర్ వెంకట్‌కష్ణ, సమగ్ర శిక్ష ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ, ఎంఇఒలు ఎన్.రామచంద్రరావు, సిహెచ్‌వి.సోమిరెడ్డి, పి.లక్షణామూర్తి, కె.తాతారావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 968/2022 in A.T.C. No. 2/2019

Between:

Katta Suryanarayana @ Simhabaludu ...Petitioner

AND

Kaki Jagadeka Sekhar and others ...Respondents

R-4: Muddana Chintamma @ Sridevi, W/o. Mangapati, Hindu, aged 55 years, House wife, R/o. AP Housing Board Colony, Lalacheruvu, Rajamahendravaram.

...4th Respondent

పై నంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 11-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.సురేష్‌కుమార్
ఆర్.ఎం.కృష్ణ

రాజమండ్రి 25-09-23

అడ్వకేట్స్, రాజమండ్రి

విజేస్‌లో ఘనంగా ప్రపంచ ఫార్మసీ దినోత్సవం

ప్రజాశక్తి - రాజానగరం

ప్రతిజ్ఞ చేస్తున్న యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు

విజేస్ ఫార్మసి కళాశాలలో సోమవారం ప్రపంచ ఫార్మసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫార్మాసిస్టులు ఆరోగ్య వ్యస్థలను బలోపేతం చేయడం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవిడ్-19 సంక్షేమం తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య వ్యవస్థల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి ఫార్మసిస్టులపై అవగాహన పెంచడానికి ఈ థీమ్ దోహదం చేస్తుందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ ఫార్మసీ అనేది ఔషధ శాస్త్రాన్ని రసాయన శాస్త్రంతో అనుసంధానించే ఒక అభ్యాసం అన్నారు. ఆధునిక సమాజంలో, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త వ్యాధులు, వైరస్‌ను దృష్టిలో ఉంచుకుని దానికి తగినట్లుగా కొత్త మందులను తయారు చేయడంలో ఫార్మసిస్టులు పాత్ర కీలకం అని అన్నారు. కళాశాల చైర్ పర్సన్ ఎం.శకుంతల మాట్లాడుతూ డాక్టర్ వ్యాధిని గుర్తిస్తే ఔషధ ఎంపిక మోతాదు వినియోగ విధానం సమస్తం అవగాహన కల్పించేది ఫార్మసిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రకళా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామానికి చెందిన బొల్లం ప్రసాద్, S/o. శ్రీరాములు అను నాకు పాస్‌పోర్టు నెంబరు M177793 కలదు. మా ఇంటి దగ్గర నుండి ది. 03-09-2023వ తేదీన జిరాక్స్ నిమిత్తం చాగల్లు సెంటర్‌కు వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ అడ్రసు, ఫోన్ నెంబరుకు తెలియచేయవలెను.

అడ్రస్: బొల్లం ప్రసాద్
S/o. శ్రీరాములు, డో.నెం. 7-55
చాగల్లు గ్రామం, చాగల్లు మండలం,
తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9573688546, 9985940904

అబ్బుర పరిచిన మాదిగమాస్టీల విన్యాసాలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామంలోని అరుంధతి పేట బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద మాదిగమాస్టీలు చేసిన పలు సాహస విన్యాసాలు అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా గొర్రె పోతుతో ఢీ కొట్టించుకోవడం, ఐదు క్వింటాళ్ల రాతి రోళ్లు గుండెపై పెట్టుకొని వాటిలో పోసిన ధాన్యం దంచడం, రాతి రాళు పైకి విసిరి ఛాతీ కాయడం, కొబ్బరి కాయ పైకి విసిరి తలపై పగలు కొట్టడం, నాలుగు ట్రాక్టర్లను ఒకే సారి తాడు కట్టి లాగడం వంటి సాహస విన్యాసాలు ప్రదర్శించారు. అరుంధతి కాలనీలోనే ఈ సాహస విన్యాసాలు ప్రదర్శిస్తామని మాదిగ మాస్టీలు తెలిపారు. తరతరాలుగా ఇదే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నామన్నారు. అరుంధతీ కాలనీల్లో ప్రదర్శనిలస్తూ వారు పెట్టిన ఆహారం తీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. అసలు తమకు గుర్తింపు కూడా ఉండట్లేదని వాపోయారు. ప్రభుత్వం తమ వృత్తిని గుర్తించి సహకారం చేసిన దాఖలాలు ఇంతవరకు లేదన్నారు. ఈ విన్యాసాల్లో అన్యం రాంబాబు, అన్యం యేసు, చిలకా సుబ్బారావు,బుద్దుల భీమ రాజు, చిలకా అబ్బులు, మన్యం ఆంజనేయులు, మన్యం జగపతి, ఎం.వెంకన్న, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

THE BAR ASSOCIATION, RAJAHMUNDRY

TENDER NOTICE

One Tree is going to be placed in Public auction in the premises District Court Complex, behind Bar Association, Building, Rajamahendravaram on 29-09-2023 at 10 AM mentioned below.

S.NO.	DESCRIPTION OF ITEM	QUANTITY
1	Live tree (Nidra ganneru)	1

Note:
1) Auction procedure will be commenced at sharp 10 AM on 29-09-2023. The intended participants can verify the tress from 9.30 AM on the same day before conducting auction.
2) The auction purchaser has to cut the trees at his own expenses including transport charges and submit PAN munber and Aadhar number at the premises of the auction.
3) The auction purchaser has to pay the amount in time to enable this association to remit the same to the Government account.
4) All the rights are reserved with the association regarding auction procedure in all aspects.

Rajahmundry
Dt. 26-09-2023

Sd/- PRESIDENT
BAR ASSOCIATION

In the Court of the 5th Additional Junior Civil Judge, Kakinada

O.S. No. 666/2020

Between:

Canara Bank (Erstwhile Syndicate Bank) Madhura Nagar Branch, Kakinada ...Plaintiff

AND

Malireddy Lakshmi ...Defendant

To:
Malireddy Lakshmi,
W/o. Satyam, aged 57 years,
Business, D.No. 16-23-43/2,
Dairy Farm Centre, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 29-9-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

P.RAMAKANTH
Advocate, Kakinada
Cell: 9849215992